తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
6 జూన్ 2026

పేజీలు - 8

## అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి
- ఫోర్-ఇన్-వన్ పర్యాటక ప్రాంతాలు కలిగిన అరుదైన ప్రాంతం ములుగు జిల్లా.
- భక్తిభావం ఉట్టిపడేలా మేడారాన్ని పచ్చగా తీర్చిదిద్దాలి.
- రాష్ట్రంలోనే అత్యధిక అడవులు కలిగిన జిల్లా, నియోజకవర్గాలలో ములుగు ప్రథమ స్థానం
- నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అడవులు.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జూన్ 05(జనంసాక్షి) :** అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, సరస్సు, అటవీ, ఆధ్యాత్మిక, పర్వత పర్యాటక ప్రాంతాలు ఒకేచోట ఉన్న అరుదైన జిల్లాగా ములుగు ప్రత్యేక గుర్తింపు పొందిందని, రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా, నియోజకవర్గంగా ములుగు అగ్రస్థానంలో ఉందని, నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అడవులు ఉన్నాయని తెలిపారు. మేడారాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్ది, అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ఇంచర్ల ఏకో పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ముఖ్య అటవీ సంరక్షణాధికారి కాళేశ్వరం జోన్ బి ప్రభాకర్ ఐఎఫ్ఎస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, సీసీఎఫ్ ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సందర్శించి, అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన చిత్రాలను వీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. అటవీ సంరక్షణపై గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వన సంరక్షణ కమిటీల తరహాలో గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువతతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి అడవుల రక్షణ బాధ్యతలను అప్పగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇప్ప పువ్వుతో తయారయ్యే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉందని, కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకంపై గిరిజనులకు శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా నిలిచిందని, ములుగు నియోజకవర్గంలో సుమారు 77 శాతం అటవీ విస్తీర్ణం ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సుమారు 64 శాతం అటవీ విస్తీర్ణంతో ములుగు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు మరింత శ్రద్ధతో మిగతా 9లో..



## ప్రారంభానికి సిద్ధంగా వరంగల్ కలెక్టరేట్!

- జి ప్లస్ 2 తో సుమారు 80 గదుల నిర్మాణం పూర్తి
- గ్రీనరీ కోసం జరుగుతున్న పనులు
- ఈనెల 12న వర్చువల్ గా సీఎం ప్రారంభించే అవకాశం?

**వరంగల్ బ్యూరో, జూన్ 05 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా ప్రజల కల సహకారం కానుంది. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వరంగల్ కలెక్టరేట్ భవనం ను ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్ల చేస్తున్నట్లు సమాచారం. దీంతో వరంగల్ జిల్లా ప్రజలు హన్మకొండలో ఉన్నటువంటి కలెక్టరేట్ కు వెళ్లకుండా ఇక వరంగల్లోనే కలెక్టరేట్లో తమ పనులు చేసుకోవడానికి అవకాశం ఏర్పడనుంది.

వార్త మెయిన్ 7లో

## హెడ్ కానిస్టేబుల్ రామారావు ఆత్మహత్య

- అనారోగ్యమే కారణమా?
- పోలీసుల కేసు నమోదు



**వరంగల్ ఎంజీఎం, జూన్ 05 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని కాశీబుగ్గ పద్మానగర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ తోరెట్టి రామారావు (1990 బ్యాచ్) తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని నింపింది. రామారావు గతంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించగా, ప్రస్తుతం సంగెం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన కాశీబుగ్గ పద్మానగర్‌లోని తన సొంత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఆయన భార్య తోరెట్టి రజిత దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. రామారావుకు 1995లో వివాహం జరగగా, ఇద్దరు కుమారులు వినీత్ రాజ్, సిద్ధార్థ్ రాజ్ ఉన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులు, సహచర పోలీసు సిబ్బందిని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ ఘటనకు సంబంధించి ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సందీప్ కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజల్లోకి వెళ్లాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు



**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 05(జనం సాక్షి):** తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్.సీ. కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి బీజేపీ పార్టీ పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ ప్రత్యేక శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా రామచందర్ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరైన పార్టీ కార్యకర్తలను అభినందించారు. శిక్షణలో చర్చించే 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. ప్రపంచం మొత్తం ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఉందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా కార్యకర్తలు తమ పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కరపత్రాల పంపిణీపైనే ఆధారపడకుండా సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక వేదికలను వినియోగిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, అదే సమయంలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను కూడా కొనసాగించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు మిగతా 9లో..

# ఎంపీఓ తండ జగదీష్‌కు సన్మానం



**చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి):** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల పంచాయతీ అధికారి తండ జగదీష్ ను పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ సన్మానిం చారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి నూతనంగా వచ్చిన మండల పంచా యతీ అధికారి తండ జగదీష్ కు శాలువా కప్పి సన్మానోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు మరాఠి కట్టయ్య, వీరస్వామి, అలవాల సరిత, బండి రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా వెంకన్న బాధ్యతల స్వీకరణ

### కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్క అందజేత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా వెంకన్న శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజే శారు. భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సంధాని జగిత్యాల జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందిస్తున్న వెంకన్నను భూపాలపల్లి జిల్లాకు నియమించారు. అదేవిధంగా ములుగు జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎంవీఐ శ్రీనివాస్ కూడా జిల్లా కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### చైర్మన్‌గా నాగపురి సమ్మయ్య గౌడ్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నిర్మాణ దశలో ఉన్న భక్తాంజనేయ స్వామి దేవాలయాన్ని పూర్తి చేసి అభివృద్ధి చేయాలి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద నూతన పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయ ఈవో మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌గా నాగపురి సమ్మయ్య గౌడ్, డైరెక్టర్లుగా ఇస్లావత్ రవీందర్, కాయితోజు రమణ, వావిళ్ళ కోమల, బెమ్మడి వెంకటస్వామి, సోదరి బాలయ్య, యంశాని శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన చైర్మన్, డైరెక్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి పాలక మండలి చిత్తశుద్ధితో కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న దేవాలయ పనులు త్వరగా పూర్తి చేసేందుకు తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మాజీ కౌన్సిలర్ ముంజాల రవీందర్, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, మూత సహదేవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

# నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### కాంగ్రెస్ నాయకులు మహబూబ్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డిలు



**తొర్రూరు, జూన్ 5 (జనం సాక్షి):** మండలంలోని వివిధ గ్రామాలలో నిరుపేద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కిన్నెర రమణమ్మ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మహబూబ్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డిలు శుక్రవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధితులకు 25 కేజీల బియ్యం, రూ.3 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలో చేరే విధంగా కృషి చేస్తామన్నారు. పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి,మాజీ సర్పంచ్లు రావుల వెంకటరెడ్డి,గడీల మాధవి సాయిలు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎండి యాకూబ్,చల్ల మీనారెడ్డి,మహంకాళి సంపత్,యర్రం రాజు యాదవ్, అబ్బనపురి వెంకటాచారి చెదుపల్లి శ్రీను, బాల్య ఐలయ్య,వేల్పుల హరీష్, వేల్పుల భార్గవ్, తూర్పాటి నాగరాజు, పస్తం సైదులు, తూర్పాటి జిందాసాహెబ్, కిన్నెర జగన్నాథం, తూర్పాటి అర్జున్, తూర్పాటి సారయ్య, తూర్పాటి పిచ్చయ్య, తూర్పాటి ముత్తమ్మ, అల్లం సైదమ్మ, కిన్నెర సంతోష్,వేల్పుల మంజుల, వేల్పుల ఎర్రింకులు, వేల్పుల ఎల్లమ్మ, వేల్పుల రాధా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

### రైతులకు అండగా ఉంటాం - ఆందోళన చెందవద్దు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 ( జనం సాక్షి ) :** కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబ ద్ధంగా చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికా రులకు సూచించారు. శుక్రవారం చిల్పూర్ మండలంలోని చిల్పూర్, నష్కల్ గ్రామ పంచాయ తీల పరిధిలో గల ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొను గోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్రస్థా యిలో పర్యటించి, పరిశీలించారు. రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ధాన్యం తడిచిందా, ఇంకా ఎంత ధాన్యం కాంటా వేయాలి, కల్లాల్లో ఇంకా ఎంత ధాన్యం ఉంది అని ఆరా తీశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదే శించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలిం చి,తూకం చేయించాలని నిర్వాహకులను ఆదేశిం చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశి త మిల్లులకు తరలిం చాలని, అదనపు లారీలు, ట్రాక్టర్ లు సమకూర్చుకో వాలని, హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించా రు. మిల్లులవద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునే లా చూడాలని ,తడిసినధాన్యాన్ని కొనుగోలుచేస్తా మని, రైతులు ఆందోళన చెంద వద్దని అన్నారు. కొనుగోళ్లనుమరింత వేగవంతంచేయాలని ఆదేశిం చారు. రైతులు తొందరపడి ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుండాప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లో విక్రయిం చి మద్దతు ధర పొందాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి, పగలు పని చేసి ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు అకాల వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కో కుండా దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడం అత్యవసరమని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. కొనుగోలుకేంద్రాల్లో టార్పాలిన్లు సరిపడాఏర్పాటు చేయా లని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా,ధాన్యం కొనుగో ళ్లను పారదర్శకంగా, సత్వ రంగా పూర్తిచేయాలని సూచించారు .ఆయా కొను గోలు కేంద్రాల్లో ఈరోజు, రేపు కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనం గా ట్రాక్టర్లతో పాటు లారీలను కూడా వినియోగిం చి రవాణా వేగం పెంచాలన్నారు. ప్రతి కేంద్రంలో తగినంత మంది హమాలీలను నియమించి పని వేగవంతం చేయాలన్నారు. అకాల వర్షాల కారణం గా ఏమైనా తడిచిన ధాన్యం ఉంటే వెనువెంటనే మిల్లులకు పంపించాలన్నారు. గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తూకం 41 కేజీలకు వేయాలని, ఎక్కువ, తక్కువ కు వేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ విజయ్ కుమార్, ఏపిఎం పిట్టల నరేందర్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వాస్తు గృహగణితామృతం పుస్తకావిష్కరణ



**చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమానికి వేదికైంది. ఆలయ అర్చకులు, ప్రముఖ యువ పండితులు కసివోజ్జల శివకృష్ణాచార్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా రచించిన వాస్తు గృహగణితామృతం గ్రంథాన్ని ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ కారెంపూడి కృష్ణమూర్తి, ఆకోజు రామాచార్యులు, శ్రీ రామోజు బ్రహ్మచారి, కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసింహా రాములు తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలి ప్రతిని ఆలయ దైవ సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రచయిత కసివోజ్జల శివకృష్ణాచార్యులు గత ఐదు సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తూ, ఎంతోమంది ప్రముఖ వాస్తు, వేద పండితుల అమూల్యమైన సూచనలు, సలహాలు తీసుకుంటూ ఈ గ్రంథాన్ని రచించారని కొనియాడారు. సాంప్రదాయ వాస్తు శాస్త్ర నియమాలను, గృహ నిర్మాణ గణితాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సరళంగా వివరించడం ఈ పుస్తకం యొక్క ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

• వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్ బ్యూరో, జూన్ 05 (జనం సాక్షి)భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు పేర్కొన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందితో కలిసి పండ్ల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు మరియు పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.ఈ పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని పేర్కొన్న ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు శ్రీ అంకిత్ కుమార్, శ్రీమతి దారా కవిత, అదనపు డీసీపీలు శ్రీ రవి, శ్రీ సురేష్ కుమార్, శ్రీ శ్రీనివాస్, ఏసీపీలు శ్రీ నర్సింహారావు, శ్రీ నాగయ్య, శ్రీ అంతయ్య, శ్రీ సురేంద్ర, ఆర్ఐలు శ్రీ సతీష్, శ్రీనివాస్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ శ్రీధర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్‌కు భరోసా

• కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపు

• పర్యావరణ దినోత్సవ ర్యాలీ




వరంగల్ బ్యూరో, జూన్ 05 (జనం సాక్షి)ప్రకృతి సమస్త జీవరాశులకు జీవనాధారమని, ప్రకృతిని కాపాడితేనే అది మనలను కాపాడుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 10 వ థీమ్ లో శుక్రవారం 5 వ రోజు న పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓ సిటీ నుండి జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థల చే ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ థీమ్ అయిన 'ప్రకృతి నుండి ప్రేరణ' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన ర్యాలీ అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా రోజుకు లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ జరుగు, దీని ప్రభావంతో వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు.సునామీలు, క్లౌడ్‌బర్స్టులు, ఇతర విపత్తులు ప్రకృతిపై మానవ జోక్యం వల్లే ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి సంప్రదాయ ఇంధనాలపై ఆధారపడకుండా గ్రీన్ హైడ్రోజన్ వంటి పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించి జెండా ఊపి ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి నుంచి స్టీల్ బాటిల్స్ వెంట తీసుకురావడం వల్ల ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందని ప్లాస్టిక్‌ను నియంత్రించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని వారు అన్నారు. అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాలని వారు పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ ఇ సునీత పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ ర్యాలీలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ ఇ సునీత, రిటైర్డ్ డిఎఫ్ఓ పురుషోత్తం, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక కె. పురుషోత్తం, టి. శ్రవణ్ కుమార్, ఎ. సంపత్ కుమార్, వి. శ్రీనివాస్, రాధ మేడం, భగవాన్, వెంకన్న సింగర్, మండల పరుషరాములు, రాజాగోవిందు, దామోదర్, డాక్టర్ సాంబమూర్తి, ఫైజుల్ రెహమాన్ లతో,,పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్, యోగ అసోసియేషన్ ప్రతినిధులు, అటవీశాఖ, హార్టికల్చర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ సమతుల్యత ముఖ్యం

## జెన్కో సీఈ శ్రీప్రకాష్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలి అని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాష్ పిలుపునిచ్చారు. పరిశ్రమల అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కేటీపీపీ ఆవరణలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఈ శ్రీప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీపీపీ పరిసరాలను హరితమయంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించి పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీపీకి చెందిన అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే పీడీ యాక్ట్

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనం సాక్షి):రైతులను మోసం చేస్తూ నకిలీ పత్తి విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ హెచ్చరించారు. బీజీ-3 వంటి నిషేధిత పత్తి విత్తనాల విక్రయం పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ ఎస్సై రమేష్, ఆర్ఎస్ఐ రాజేష్‌తో పాటు సిబ్బంది జిల్లాలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాల నివారణపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా నిషేధిత విత్తనాలు లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుని రెండేళ్ల వరకు జైలుకు పంపిస్తాం అని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లాలోని ప్రతి మండలంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచుతాయని పేర్కొన్నారు. రైతులు కేవలం అధికారిక లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నకిలీ విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం



నల్లబెల్లి, జూన్ 05 (జనంసాక్షి): గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండలంలోని లెంకలపెల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఇందులోపర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం అంశములపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే కాకుండా దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ బిల్డింగును ప్రభుత్వ నిధులతో త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తడి పొడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ ఎరువును తయారుచేసి అదనపు ఆదాయాన్ని గ్రామపంచాయతీకి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత. ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు,వివో అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

## ఉప్పరపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం



చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి): ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏక్ పేడ్ మాకే నామ్ అని ఇచ్చిన పిలుపులో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో పల్లె దవకఖాన, అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నెక్కొండ రైల్వే బోర్డు సభ్యులు సంగెం శంకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, నవీన్, రాజు, మేఘన, కుమారస్వామి, వెంకన్న, మల్లేశం, పవన్, నీలమ్మ, రజిత, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

• **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ ఆలయం, ప్రధాన రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరం అని పేర్కొన్నారు .జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో, వర్షపాతం పెరగడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. పర్యావరణానికి విఘాతం కలిగితే ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి

### ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్



**నల్లబెల్లి, జూన్ 05 (జనంసాక్షి) :**భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొండాయిల్ పల్లె గ్రామంలో సర్పంచ్ ఎరుకల స్వప్న అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. స్వచ్ఛ గ్రామం, సురక్షిత నీరు, గాలి, మిషన్ లైఫ్ వంటి అంశములపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నీరు పొదుపుగా వాడడం, నాలుగు రకాలుగా చెత్తను ఇంటి వద్దనే వేరు చేయాలని సూచించారు. గాలి, నేల, నీరు కలుషితం కాకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని గ్రామస్తులకు తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవ ండలి, మహిళలు గత సమావేశంలో చేసుకున్న తీర్మానం ప్రకారం ప్లాస్టిక్ కవర్ వాడకం నిర్మూలనలో భాగంగా ప్రతి మహిళ సొంత నిధులతో గ్రామపంచాయతీ సమక్షంలో బట్ట సంచి కొనుగోలు చేసి పిప్పిభూషణ్ చేయడాన్ని అతను అభినందించారు. అన్ని గ్రామాలలో ఇలాంటి బట్ట సంచుల వాడకని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, పాలకమండలి సభ్యులు, మహిళా సంఘాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి విధిగా సంరక్షించాలి

### తిమ్మరాయిని పహాడ్ గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్



**చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి):** మొక్కలను నాటి విధిగా సంరక్షించాలని తిమ్మరాయిని పహాడ్ గ్రామ సర్పంచ్ ధారావతు రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో ఇంటింటికి మొక్కలను నాటి విధిగా సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. మొక్కలను నాటి విధిగా సంరక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు మంద నరేష్, దీప, రజిత, గ్రామ కారోబార్ యాకుబ్ పాషా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

### డాక్టర్ చేపూరి వినోద్



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 ( జనం సాక్షి ) :**టీపీసీసీ ఎస్సీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా స్టేషన్గన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ శాఖ జనగామ జిల్లా చైర్మన్ డాక్టర్ చేపూరి వినోద్ ను నియమిం చడం జరిగిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)ఎస్సీశాఖ రాష్ట్ర చైర్మన్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన చేపూరి వినోద్ మాట్లాడుతూ ఎస్సీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి, రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన తనని గుర్తించి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)ఎస్సీ శాఖ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణకు, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు, ప్రజా ప్రతినిధులకు తది తర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### ఎఎమ్మార్ ఆధ్వర్యంలో



**మల్హార్,జూన్05(జనంసాక్షి)**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంపదల సంరక్షణ మరియు పచ్చదనం పెంపొందింపుపై అవగాహన కార్యక్రమాలు తాడిచెర్ల-1 ఓపెన్ కాస్ట్ మైన్ ప్రాంగణములో మొక్కలు నాటుతూ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కే ఎస్ ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కే సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్, హెచ్ ఆర్ డి.జి.యమ్ రమేష్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, అటవీ వినాశనం వంటి సమస్యలు మానవాళికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

## సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

**అస్సన్నపేట జూన్ 5 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని పడమటి కేశవాపూర్ మాజీ సర్పంచ్ సామాజిక సేవకులు గిద్దల రమేష్ పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో అయినా పేదవారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు. కార్యకర్తతో కలిసి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిటివిద్యనాథ్. ఆముదల మల్లారెడ్డి. ఈదులకంటి వెంకట్ రెడ్డి. మల్యాల అఖిల్ మాల. కర్రె నరేష్ .బొట్టు గణేష .చెవుల రాజేష్. దిడ్డిగా రమేష్. దేవరకొండ రమేష్. గంధముల స్టాలిన్. కంటెం కరుణాకర్.కళ్లెం రమేష్.బిక్షపతి. రాజు.సిరిపాటి దేవదాసు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ఆర్థిక సహాయం



**బచ్చన్నపేట జూన్ 5 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డిపల్లి సర్పంచ్ సిద్దినర్సమ్మ మల్లయ్య ల ఏకైక కుమారుడు ప్రమాదవ షాత్తు రోడ్డు ప్రమాదడం లో మృతి చెందాగా విషయం తెలుసుకున్న జనగామ నియోజక వర్గ ఇంచార్జి మాజీ ఏం యల్ ఏ కొమ్మూరి ప్రతాపరెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ ద్వారా అందజేశారు. తద్వారా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమలో బచ్చనపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు మాజీ.మాజీ. ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్ చిలుముల సుధాకర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి దత్తరపు నరేష్. జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి గార్లపాటి మహిపాల్ రెడ్డి. బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్య. వెంకయ్య. బొట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆగ్నివీర్‌కు ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



**నెల్లికుదురు/తొర్రూరు, జూన్ 5( జనం సాక్షి):**నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆశోద ప్రశాంత్, గుండెపాక గణేష్ లు భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన ఆగ్నివీర్ నియామకాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎన్.స్.స్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్.స్.స్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల మరియు నిరంతర శ్రమతో ఈ విజయాన్ని సాధించారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను సాధించగలరని వారు నిరూపించారని అన్నారు. దేశ సేవకు అంకితమయ్యే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధుకు వేళాయె సారు

- రైతు బంధు కోసం రైతుల ఎదురుచూపులు
- బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్

**బజార్హత్నూర్ జూన్ 05 (జనం సాక్షి):**-తెలంగాణలో వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతుల ఖాతాల్లో తక్షణమే రైతుబంధు నిధులు జమ చేయాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.10,000 పెట్టుబడి సాయం అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు మరింత మేలు చేస్తామని ఈసారి రైతుబంధు 10 వేలే వస్తది, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 12 వేలు వస్తదని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక రైతు బంధు పేరును రైతు భరోసాగా మార్చి ప్రచారం చేసుకోవడమే తప్ప రైతులకు సకాలంలో నిధులు అందించడంలో విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం కింద ఎకరానికి సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని చెప్పినా, అమలులో తీవ్ర జాప్యం జరిగిందని పేర్కొన్నారు. 2025లో విడతల వారీగా నిధులు విడుదల చేయగా, రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ప్రభుత్వం 2025లో రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, రైతులు సకాలంలో పెట్టుబడి సాయం కోసం ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు. మృగశిర కార్తె




వరకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అయిన రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి సూటిగా మజర్ ప్రశ్నలుఎగ్గొట్టిన మూడు విడతల రైతుబంధు ఎప్పుడూ ఇస్తారు.రైతులకు పంటల సాగు ప్రారంభానికి ముందే ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం ఎందుకు ఆలస్యంగా అందుతోంది.ఎన్నికల హామీల ప్రకారం రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు భరోసా అందిందా.అర్హులైన రైతుల పేర్లు జాబితాల్లో లేకపోవడానికి కారణం ఏమిటిరైతు బంధు అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన వేగం కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చూపలేకపోతోంది.రైతు భరోసా నిధుల విడుదలపై ప్రభుత్వం పూర్తి శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధమాఅని ప్రశ్నించారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, రైతుల విషయంలో మాటలు కాకుండా చేతల్లో చూపాలని మజర్ డిమాండ్ చేశారు. ఒకపక్క రైతుబంధు వేయక, ఒక పక్క కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయక కేవలం కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రస్తుత వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ వెంటనే రైతు భరోసా నిధులు జమ చేసి, రైతుల ఆందోళనకు ముగింపు పలకాలని కోరారు.

## కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**కుబీర్, జూన్ 05, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇతర వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాలలోని అధ్యాపక బృందం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వదులుకోకుండా లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొల్లపల్లిలో గ్రామ సభ, మొక్కల నాటకం



**నెన్నెల్, జూన్ 5 (జనం సాక్షి)**నెన్నెల్, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జాడి లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.గ్రామంలో పొడి చెత్త, తడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని, అలాగే కిరాణా దుకాణాల యజమానులు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా వేరు చేసి భద్రపరచాలని సూచించారు. నిబంధనలు పాటించని కిరాణా దుకాణాల యజమానులపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి, వార్డు సభ్యులు లింగంపల్లి నిర్మల, బొర్లకుంట రాజేష్, ధర్మరాజుల భీమయ్య, బుధర్ది మధునక్క, పంచాయతీ కార్యదర్శి సాయి తేజ, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఎస్‌హెచ్‌జీ సీసీ అనిల్, మాజీ సహకార సంఘం చైర్మన్ ఇందూరి రమేష్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, లింగంపల్లి రాజేష్, భూమయ్య, రాజన్న, జీపీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ మొక్కల సంరక్షణకు అందరూ కృషి చేయాలని సభలో పిలుపునిచ్చారు.

# మొక్కలు నాటి భూమిని కాపాడాలి

**ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో చైర్‌పర్సన్ సంధ్యారాణి**

**రామకృష్ణాపూర్, జూన్ 05 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, పర్యావరణ అసమతుల్యత కారణంగా భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. పచ్చని చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. పచ్చని చెట్లు--ప్రగతికి మెట్లు' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, కార్యాలయాలు, ఖాళీ



స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. పచ్చదనంతో కూడిన పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాసాయిపేట్ గ్రామంలో గందరగోలంగా మారిన గ్రామసభ

**కడెం: జూన్ 5 (జనం సాక్షి)** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంచార్జ్ సర్పంచ్ ఎట్టం రాజవ్వ, పంచాయతీ కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్రామసభ నిర్వహించారు. గ్రామం లో



జరిగిన గ్రామసభకు ప్రజలకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడం లేదంటు ఇంచార్జ్ సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మాత్రమే ఈ గ్రామ సభ నిర్వహించడంపై గ్రామంలో గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ ఇటీవల మృతి చెందడంతో సర్పంచ్ లేక ఉపసర్పంచ్ కి ఇంచార్జ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అయితే గ్రామంలో ఏ కార్యక్రమం అయినా గ్రామ సభ నిర్వహించిన కేవలం ఇంచార్జ్ సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలోని ఎవరికి ఏలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారని, గ్రామసభలో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న సమస్యల పట్ల అభివృద్ధి ఏమాత్రం ముందుకు కొనసాగడం లేదనిఈ విషయమై ఎంపీడీవోని వివరణ కోరగా ప్రభుత్వానికి సర్పంచ్ ఎన్నికపై వివరణ కోరమని త్వరలోనే ఇట్టి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు నాయకులు స్పందించి ఎన్నికలు తొందర్లోనే నిర్వహించేలా చేయాలని గ్రామంలోని సమస్యల పట్ల పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీఓ

**నెరడిగొండ జూన్2(జనంసాక్షి):**మండలంలోని తేజపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం రోజున మండల ఇంఛార్జి ఎంపీడీఓ అధికారి ఎల్ రమేష్ సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి గ్రామ సర్పంచ్ సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలుచేస్తోందన్నారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు పురిగుడిసెలను గుర్తించి పరిశీలించారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని కోరారు.సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం కల్పిస్తుందని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కొత్త ఇంటిలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేస్తూ,వారి జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు,అధికారులు మహిళలు,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గుసాయి తాత విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి



**నిర్మల్ జూన్5,జనం సాక్షి:**బేడా బుడగ జంగం కుల పెద్ద గుసాయి తాత విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ బేడా బుడగ జంగం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం నాయకులు వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి ను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ బేడా బుడగ సంఘం నాయకులు పాల్గొన్నారు

## బీజేపీకి కార్యకర్తలే వెన్నెముక.. తెలంగాణలో తదుపరి ప్రభుత్వం బీజేపీదే: ఎమ్మెల్యే రామారావు పటేల్



**నిర్మల్ బ్యూరో, జూన్ 5:(జనంసాక్షి)** బీజేపీకి అసలైన బలం నిబద్ధత కలిగిన కార్యకర్తలేనని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బాలాజీ ఇన్‌లో నిర్వహించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రసంగించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను కార్యకర్తలు లోతుగా అవగాహన చేసుకోవాలని సూచించారు.తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి నుంచి నాయకులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.జిల్లా పార్టీ నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని రాబోయే ఎన్నికల్లో విజయానికి అవసరమైన వ్యూహాలు, మెలకువలు నేర్చుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గోపిడి స్రవంతి రెడ్డి, భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మోళ్ల దత్తాత్రి పటేల్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, బీజేవైఎం నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నచ్చన్ ఎల్లాపూర్‌లో పర్యావరణ పరిరక్షణపై గ్రామసభ



**కదం: జూన్ 5(జనం సాక్షి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పరిశుభ్రత, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న, పంచాయతీ కార్యదర్శి శాంత మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని, అందువల్ల ప్లాస్టిక్ సంచులు, ఒకసారి వాడి పారేసే వస్తువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు కదం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు గంగన్న, పంచాయతీ కార్యదర్శి శాంత, ఉపసర్పంచ్ లక్ష్మీ, వార్డు సభ్యులు ఉదయ్, అంబాజీ, నాగేష్, దేవా, ఎఫ్ఏ కమలాకర్, ఏఎన్ఎం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, సుమలత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**దస్తురాబాద్, జూన్ 05 (జనంసాక్షి):**మండలంలోని మున్యాల గ్రామ పంచాయతీ నందు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని సర్పంచ్ కట్కూరి లలితరాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావనాన్ని కాపాడాలని, చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లావణ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణలో ఎస్ హెచ్ జి సభ్యులకు పారిశ్రామిక శిక్షణ



**వరంగల్ ఎంజీఎం, జూన్ 5(జనంసాక్షి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు నాలుగు రోజులపాటు ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శిక్షణ కార్యక్రమాన్ని నేటి నుండి నిర్వహించడం జరుగుతోంది.ప్రతి రోజు 120 మంది లబ్ధిదారులకు ఈ శిక్షణ అందజేస్తూ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వ్యాపార అవకాశాలు, వ్యాపార నిర్వహణలో మెలకువలు, ఉత్పత్తుల మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణ, వ్యాపార విస్తరణ వంటి అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే పాల్గొన్న సభ్యుల సందేహాలకు సమాధానాలు అందిస్తూ వారికి అవసరమైన మార్గనిర్దేశం చేశారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, వాటి అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణకు అవసరమైన లైసెన్సులు, అనుమతులు, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలపై కూడా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ వ్యాపారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ఆదాయ వృద్ధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకునే అవకాశం కలుగుతుందని ఉప కమీషనర్ సమ్మయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆమోదిత శిక్షణ భాగస్వామ్య సంస్థకు చెందిన నిపుణులు మోహన్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు సందీప్ కుమార్, శ్రీలత, జీడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ సమ్మయ్య, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ రమేష్‌తో పాటు సీఓలు రమా, రజిత, శ్రీలత, రాజ్‌కుమార్, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**కాసిపేట జూన్ 5 (జనం సాక్షి )**మందమర్రి ఏరియాలోని కాసిపేట్-2 ఇన్‌క్లైన్ గనిపై ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా నూతన ఏజెంట్ మహ్మద్ అబ్దుల్ ఖదీర్ పాల్గొన్నారు. ఇటీవలబదిలీలపై ఇక్కడికి వచ్చిన ఆయనకు గని అధికారులు, కార్మికులు ఘన స్వాగతం పలికారు.గని ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ కార్మికులు, అధికారులతో కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గని ఆవరణలో ఆయన స్వయంగా మొక్కను నాటారు. గని పరిధిలో మొత్తం 110 మొక్కలను నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.మొక్కలు నాటిన అనంతరం గని మేనేజర్ కార్యాలయంలో అధికారులతో ఏజెంట్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ, గనిలో రక్షణకు (సేఫ్టీ) ప్రథమ ప్రాధాన్యత ఇస్తూనే, వ్యయ నియంత్రణ (కాస్ట్ కటింగ్) పద్ధతులను పక్కాగా పాటించాలని సూచించారు. బొగ్గు ఉత్పాదకతను మరింతగా పెంచేందుకు ప్రతి ఒక్క అధికారి, కార్మికుడు సమన్వయంతో కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. నూతన ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు గని అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.గని మేనేజర్ లక్ష్మీనారాయణ అధికారులతో కలిసి స్వయంగా భూగర్భ గని (అండర్‌గ్రౌండ్) లోపలికి వెళ్లారు. అక్కడ జరుగుతున్న మైనింగ్ పనులను, కార్మికుల రక్షణ చర్యలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సురక్షితమైన పద్ధతుల్లో బొగ్గు ఉత్పత్తిని ఎలా పెంచవచ్చనే అంశంపై క్షేత్రస్థాయిలో విలువైన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో కాసిపేట-2 ఇన్‌క్లైన్ ఎన్విరాన్మెంటల్ అధికారి సప్పిడి కృష్ణప్రసాద్, పిట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండపల్లి నర్సయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారుల వేధింపులతోనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి శ్రీధర్ బాబు ఆత్మహత్య: జేఏసీ ఆరోపణ

**నిర్మల్ బ్యూరో, జూన్ 5: (జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ గిరిజన సంక్షేమ శాఖలో ఔట్‌సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వాద్య శ్రీధర్ బాబు మృతిపై నిర్మల్ జిల్లా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీధర్ బాబు ఆత్మహత్యకు నిరసనగా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాహుల్ రాజ్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, మృతుడి భార్య చేసిన ఫిర్యాదు ప్రకారం కార్యాలయ వేధింపులు, మానసిక ఒత్తిళ్లే ఈ విషాద ఘటనకు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.శ్రీధర్ బాబు ఆత్మహత్యకు కారణమైన అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి, కుటుంబంలో ఒక అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అధికారుల వేధింపులు, మానసిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక ఫిర్యాదు పరిష్కార కమిటీ ఏర్పాటు చేసి, భద్రమైన పని వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం



**తాండూర్, జూన్ 05( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూరు మండలం బదిలీపై వెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు ఉప్పులేటి శంకర్ కిష్టంపేట్ క్లస్టర్ కి మరియు వి వి ధనలక్ష్మి రేచిని క్లస్టర్ కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం కొత్తపల్లి రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూర్ మండలంలో వీరు ఎంతోమంది రైతుల మన్ననలు పొందడం సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమంలో తాండూరు మండల అగ్రికల్చర్ అధికారి సుష్మ మరియు తాండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ శంకర్, మసడీ శ్రీరాములు , దత్తు దొర ,తాండూరు మాజీ సర్పంచ్ ఉమారాణి ,అగ్రికల్చర్ అధికారులు,రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టీఆర్పీ పార్టీలో చేరికలు

## మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో



**తాండూర్, జూన్ 05( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలానికి చెందిన పలువురు గ్రామస్థులు మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు మహేశ్ వర్మ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాజ్యాధికారం సాధించేందుకు సమరశంకం పూరించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని తెలిపారు. అధికారం, ఆత్మగౌరవం, వాటా నినాదంతో, తెలంగాణ అమరుల, మహానీయుల ఆశయాలను నిరవేర్చందుకు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో మనమంతా కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జులై 5న ఉద్యమాల ఖిల్లా భువనగిరి గడ్డపైన బీసీల, బహుజనుల ఐక్యతను చాటేలా, అధికారం సాధించేందుకు ప్రతిఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని, రాజ్యాధికార సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లో ముందుండి పనిచేయాలని కోరారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ద్వారానే సామాజిక తెలంగాణ సాకారం అవుతుందని, యువతకు దిశా నిరదేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శి పడాల శివతేజ, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్, తాండూరు మండలం ప్రధాన కార్యదర్శి భద్రపు శ్రీధర్, బెల్లంపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ చాపిడి ప్రశాంత్, వీర ముష్టి వీరభద్రయ్య సంఘం సభ్యులతో పాటు, నాయకులు బాణాల చెన్న వీరయ్య, బాణాల రాజు, మల్యాల గురవయ్య, మల్యాల శ్రీనివాస్, మల్యాల వెంకటరమణ, మల్యాల రమేష్, మల్యాల శేఖర్, బాణాల గురు ప్రసాద్, బాణాల పోశయ్య, కడారి సతీష్,కడారి సందీప్, కడారి చిన్న సత్తి, బాణాల శివ, బాణాల శేఖర్, బాణాల రమేష్.బాణాల రవి,బాణాల వంశీ పాల్గొన్నారు,

# మొక్కలను కాపాడుకోవాలి



**కౌటాల జూన్ 05 (జనం సాక్షి)**నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కన్నేపల్లి సర్పంచ్ మోర్లే పార్వతీ పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సభలో పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లె సమత, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు , ప్రజా ప్రతినిధుల ,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

- **ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు**
- **బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి**
- **ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపినాథ్**



**గూడూరు,జూన్05(జనంసాక్షి):**బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపినాథ్ తల్లిదండ్రులను వేడుకొన్నారు.గూడూరు మండలం పాటిమిదిగూడెంలో ప్రొపెసర్ జయశంకర్ బడి బాట-భవితకు బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇంటింటికి తిరిగారు.ఈసందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ నేను ప్రభుత్వ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని,మీ పిల్లలకు అక్షరంతో పాటు వ్యక్తిత్వం,విలువలు,జీవిత పాఠాన్ని నేర్పుతా..మీ బిడ్డను మా బడికి పంపండి,ఈ దేశానికి గొప్ప పౌరుడిగా తీర్చిదిద్దుతానని అన్నారు.మీ పిల్లల భవిష్యత్తుకు పునాది ప్రభుత్వ పాఠశాలలేనని, నాణ్యమైన విద్యను అందించడానికి ఉచితంగా చదువు,పుస్తకాలు, యూనిఫామ్,మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాసులు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు బోధిస్తున్నామని, బడి అంటే భయం కాదు, భరోసా,ప్రభుత్వ బడికి పంపండి ఆడుతూ,పాడుతూ చదువుకుందామని,ఒక్క విద్యార్థి భవిష్యత్తు మారితే,వారి కుటుంబం తలరాత మారుతుందని తల్లితండ్రులకు హితబోధన చేశారు.గ్రామంలో వృద్ధురాలు ఎవరయ్యా మీరు...అమ్మ బాగున్నావా...నేను మీ గ్రామంలో సర్కారు బడిలో పిల్లలకు చదువు చెప్పే టీచర్ ని, ప్రభుత్వ బడులల్లో పిల్లలను చేర్పించడానికి ఇంటింటికి తిరుగుతున్నానని చెప్పడంతో ఆ వృద్ధురాలు సంతోషంతో నవ్వుతు ఇంత ఎండలో తిరుగుతున్నావా అని,సరే మంచిది నాయనా.. మా ఊళ్ళో పిల్లలందరూ సర్కారు బడికే వస్తారట మంచిగా చదువు చెప్పు సారూ..పోయి రమ్మని చెప్పింది.

# మరుగు దొడ్లకు మోక్షం ఎప్పుడు

### ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు



**కౌటాల జూన్ 05 (జనం సాక్షి)**తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల కోసం గతంలో మరుగుదొడ్లు కట్టించారు అలా ఒదిలేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు లక్షల రూపాలు వెచ్చించి మరుగుదొడ్లు కట్టించా రు. పనులు పూర్తి చేసి నీళ్ల వసతి కోసం ట్యాంక్ కూడా బిగించారు. ఏండ్లు గడుస్తున్న ఉపయోగం లో తెచ్చే అధికా రులు మాత్రం కరువయ్యారు.పాడు బడ్డ భవనం లా దర్శన మిస్తుంది.తహసిల్దార్ కార్యాల యానికీ ప్రతి రోజు వందల మంది వస్తుంటారు.మరుగుదొడ్లు ఉపయోగం లో లేనందున ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోజు అధికారులు, ప్రజా ప్రతినిధులు అదే కార్యాలయానికి వస్తుంటారు, కని ఎవ్వరు పట్టించుకోవడం లేదు. ఇప్పటి కైన సంబంధిత అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు అందుబాటులో తేవాలని కోరుతున్నారు.

# ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ జన్మదిన వేడుకలు




**ఏటూరునాగారం, జూన్ 05(జనంసాక్షి).**భారత క్రీడా రంగానికి విశిష్ట సేవలు అందించి, దేశ అత్యున్నత కోచింగ్ పురస్కారమైన ద్రోణాచార్య అవార్డును అందుకున్న ప్రముఖ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్ 61వ జన్మదిన వేడుకలు ఏటూరునాగారం క్రీడా ప్రాంగణంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.కోచ్ పర్వతాల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లాలోని కోచ్‌లు, క్రీడా ప్రేమికులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ నాగపురి రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, భారత అథ్లెటిక్స్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు క్రీడా ప్రముఖులు, నాగపురి రమేష్ వేలాది మంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని, ఆయన శిక్షణలో అనేక మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారని" పేర్కొన్నారు.వేడుకల్లో పాల్గొన్న క్రీడాకారులకు అరటిపండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించే సందేశాలు అందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు భావన, భారత్, సిరాజ్, లక్ష్మణ్, భవాని తదితరులు పాల్గొన్నారు.ద్రోణాచార్య అవార్డు గ్రహీత శ్రీ నాగపురి రమేష్ సేవలు భారత క్రీడాచరిత్రలోచిరస్థాయిగా నిలిచిపోతాయనిపలువురు క్రీడాకారులు అభిప్రాయపడ్డారు.

# మాదారంలో ప్రత్యేక గ్రామసభ

**తాండూర్, జూన్05( జనం సాక్షి)**ప్రజాపాలన-ప్రతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణలో భాగంగా తాండూర్ మండలం మాదారంగ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజున సర్పంచ్ లక్ష్మణ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేస్తూ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విపత్తుల సన్నద్ధతపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి , వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ మీనా, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం




**పెంచికల్ పేట్ జూన్ 5,(జనంసాక్షి ),**తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, బుధవారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెంచికల్. పేట్ అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఎ.హరిత, జిల్లా అటవీశాఖాధికారి జ.ఎ. బాలమణి , జిల్లా ఎస్పీ నితిక పంత్ కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ ౼ా.అప్పయ్య , మరియు అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలో ఉన్న అత్యంత అరుదైన మరియు చారిత్రక ప్రాధాన్యత కలిగిన వృక్ష శిలాజాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని రాబోయే తరాలకు ఈ శిలాజాలను భద్రంగా అందించాల్సిన అవసరం ఉందని, వీటి రక్షణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఉన్నతాధికారులు పలు సూచనలు చేశారు. మానవ మనుగడకు, అడవులు మరియు చెట్లు ఎంతో కీలకమని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే అడవుల పెంపకం ఒక్కటే మార్గం. రాబోయే భావితరాలకు మనం ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ, పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలిని, పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైనా ఉంది. నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా కాపాడుకోవాలి," అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలన కి సంబంచిన పోస్టర్ ను విడుదల చేశారుఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో పాటుగా, పెంచికల్ పేట్ మరియు బెజ్జూర్ రేంజ్ అటవీ సిబ్బంది, పెంచికల్ పేట్ తహసీల్దార్ రవీందర్, ఎల్కపల్లి,సర్పంచ్లు భక్తు. భక్తు. రాంచందర్, షేక్. ఉస్మాన్, గ్రామస్తులు పారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని సంక్షోభం లోకి నెట్టివేసిన ప్రధాని నరేంద్ర మోడీ

## 12 ఏళ్ల పరిపాలల్లో మోడీ చేసింది శూన్యం



**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 05 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో విలేకరుల సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు మాట్లాడుతూ 12 ఏళ్ల పరిపాలనలో దేశాన్ని సంక్షోభంలోకి మోడీ నెట్టివేశాడన్నారు అన్ని రంగాల్లో విఫలమయ్యాడన్నారు. మోడీ చర్యలను నిరసిస్తూ సెప్టెంబర్ 28న లక్షలాది మందితో దేశ రాజధాని ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించబోతున్నామన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ట్రైన్స్ లో ఢిల్లీ చేరుకోబోతున్నారన్నారు ఆగస్టు 6 నుండి 14 వరకు మోడీ పెంచిన ధరలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించబోతున్నామన్నారు .రాష్ట్రాల్లో అధికారమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారు కానీ రాష్ట్రాల మీద ప్రేమతో కాదన్నారు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తున్నారని మొన్న బీహార్ లో నితీష్ కుమార్ ను దించాడన్నారు. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ ను దెబ్బతీస్తున్నారు అని అన్నారు. ఇక నుంచి సిపిఐ మిలిటెంట్ పోరాటాలు చేస్తుందన్నారు. ప్రజల మధ్యలోనే ప్రజల కోసం సిపిఐ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సవ్యంగా సాగడం లేదన్నారు.ఈ, విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టబోయిన శ్రీనివాస్, 18 వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ పాల్గొన్నారు.

# సమత డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం




**తొర్రూరు, జూన్ 5 ( జనం సాక్షి):**కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం ఈ రోజు పట్టణ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది అని ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి మరియు డైరెక్టర్ రామ్ రెడ్డి హాజరై లో వారు ప్రకృతి మనకు ప్రాణాధారమైన గాలి, నీరు, ఆహారం మరియు జీవనాధారాన్ని అందిస్తుంది. కానీ మనిషి తన స్వార్థం కోసం, అభివృద్ధి పేరుతో ప్రకృతిని విపరీతంగా ధ్వంసం చేస్తున్నాడు. అడవుల నరికివేత, ప్లాస్టిక్ కాలుష్యం మరియు పారిశ్రామిక వ్యర్థాల వల్ల గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల కాలానుగుణంగా వర్షాలు పడకపోవడం, కరవు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను మనం ఎదుర్కొంటున్నాము.భూమి మనకు పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన ఆస్తి కాదు... అది మన భవిష్యత్ తరాల నుండి మనం అప్పుగా తీసుకున్న ఆస్తి. కాబట్టి, ఆ అప్పును మనం సురక్షితంగా తిరిగి చెల్లించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యతే కాదు, ప్రతి ఒక్క పౌరుడి నైతిక బాధ్యత అని వారు మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కలశాల ప్రిన్సిపల్ వి. వెంకన్న, సమత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జె. రవీందర్, వీరన్న, ఎన్ . ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తండా.హరీష్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

# తప్పిన పెద్ద అగ్ని ప్రమాదం

## సర్పంచ్ బండారి నర్సింగం

**మల్లూర్, జూన్ 05(జనంసాక్షి)**మానవత్వం చాటుకున్న పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం. శుక్రవారం రోజున సాయంత్రం పెద్దతూండ్ల గ్రామం పక్కన ఉన్న పొలాలలో మంటలు చెలరేయడంతో సర్పంచ్, గ్రామస్తులతో కలిసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైర్ ఇంజన్ ను పిలిపించారు.మంటలు అదుపులో కి రావడం తో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. సర్పంచ్ బండారి నర్సింగం మాట్లాడుతూ పెద్ద అగ్ని ప్రమాదం తప్పింది అని అన్నారు.మంటలు ఆర్పడానికి సహాయపడిన తోటి గ్రామస్తులైన తాటికొండ కుమారస్వామి, కీర్తి రాములు, తొగరి సుధాకర్, జక్కుల రజనీకాంత్ లను సర్పంచ్ అభినందించారు.

# మహిళలు, చిన్నారుల రక్షణకు శాఖల సమన్వయం కీలకం

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### భూపాలపల్లిలో 'భరోసా' కన్వర్జెన్స్ సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాస సేవలు అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరం అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో భరోసా కార్యక్రమానికి సంబంధించి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బాధితులకు వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు అవసరమైన సేవల కల్పన, రిఫరల్ వ్యవస్థ బలోపేతం, సంక్షేమ కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. బాధితులకు



ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందించే దిశగా భరోసా కేంద్రాల పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఐసిపిఎస్ అధికారులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు, సిడబ్ల్యుసి, జెజెడబ్ల్యు సభ్యులు, డిఎల్ఎస్ఎ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సెర్ప్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు, భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబ

**వరంగల్ ఈస్ట్, జూన్ 05 (జనం సాక్షి)**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి కాళోజీ మార్గ్ వరకు ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.వి.నిర్మలా గీతాంబ, జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రధాన న్యాయమూర్తులు, అదనపు జిల్లా న్యాయమూర్తులు డా.టి.శ్రీనివాస రావు, నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఏ.ప్రదీప్, జి.రామలింగం మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి.గణేష్, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, వరంగల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాధిక, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పర్యావరణమును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన మరియు పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.



మొక్కలను కాపాడుకోవడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకున్నప్పుడు పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా నిర్మూలించుకోగలము. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు అందరం కలిసి నడువాలని కోరారు. అలాగే, పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని ప్రధాన న్యాయమూర్తి కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అలాగే అడవులను సంరక్షించాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించాలి, ప్రజా రవాణా, సైకిల్ నడకలను ప్రోత్సహించాలి, పర్యావరణ హిత వస్తువులనే వాడాలని, వ్యవసాయంలో రసాయన, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

## ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ




**మహదేవపూర్: జూన్ 5 (జనంసాక్షి).** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ మహదేవపూర్ మండల కేంద్రంలో పురవీధుల నుంచి బస్టాండ్ అవరణ సమీపము వరకు ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి మడక మధు నేతృత్వంలో ర్యాలీ కార్యక్రమం చేపట్టినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాధికారి పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ హసీనా భాను, డివిజన్ ఫారెస్ట్ అధికారి సందీప్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ,బాలికల పాఠశాల ఇన్చార్జి సరిత, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆదుప రాజయ్య. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం,చెట్లను పెంచుదాం, ప్రాణవాయువును కాపాడుదాం, ప్లాస్టిక్ వద్దు, పర్యావరణ ముద్దు, నీరు పొదుపు చేయండి, భవిష్యత్తును కాపాడండి అంటూ నినాదాలతో ప్రధాన వీధుల గుండా బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ సందీప్ రెడ్డి మాట్లాడుతూ. ప్లాస్టిక్ ను వాడవద్దని ప్లాస్టిక్ వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరమని అడవులను రక్షించుకుంటే చెట్లనుండి స్వచ్ఛమైన గాలిని ఇస్తుందని పర్యావరణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రకృతి వల్ల వాతావరణము కూడా చల్లగా మారుతుందని ఎఫ్డిఓ అన్నారు. అనంతరం. విద్యాధికారి పురుషోత్తం రెడ్డి. ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మధు మాట్లాడుతూ. మొక్కలు నాటడం మన సాంస్కృతి వాటిని కాపాడడం మన బాధ్యత ఒక విద్యార్థి ఒక మొక్కను నాటి రక్షిస్తే హరితవనముగా మార్చవచ్చని నీరు గాలి నేల ఈ మూడిటిని కలుషితం చేయకుండా భావితరాలకు అందిస్తూనే మన నిజమైన విద్యావంతులమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కల్పన. వార్డు సభ్యులు. ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటెన్సీవ్ రివిజన్-2026 పై శిక్షణ




**ఆత్మకూర్, జూన్ 5 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదిక, లో సూపర్వైజర్ లు బి ఎల్ వో లకు రాబోయే స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్-2026 పై శిక్షణ కార్యక్రమమునకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి 104- పరకాల శాసనసభ నియోజకవర్గము రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ, తహసిల్దారు యన్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొనినారు. ఈ సమావేశంలో బి యల్ ఓ సూపర్వైజర్ లకు బిఎల్ఓ లకు ఎస్ఐఆర్ 2026 శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శివ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఎస్ ఐ ఆర్ లో భాగముగా బిఎల్వోలు ప్రతి ఓటరుకు ఇన్ఫర్మేషన్ ఫారం ఇవ్వవలెనని తెలియజేసినారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడడం, ఎన్యుమరేషన్ ఫామ్ ఏ విధముగా వివరాలు నమోదు చేయాలి తెలియజేసినారు. డిక్లరేషన్ ఫామ్ గురించి తెలియజేశారు. తదితర విషయాలు వివరంగా తెలియజేసినారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఎండీ ఫారూఖ్ పాషా ఎం ఆర్ ఐ జె. హారిక ఏ ఆర్ ఐ బి. శ్రీదేవి ఎంపీఎస్ఓ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**

నెక్కొండ, జూన్ 5 (జనంసాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో హరిప్రసాద్, మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని పర్యావరణ కాపాడుదాం,ఈ భూమిని రక్షించుదాం భూమి మనకు వచ్చిన వారసత్వం కాదు,మన పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం స్వచ్ఛమైన గాలిని, పచ్చని ప్రకృతిని పదిలంగా కాపాడుకుందాం చెట్లు నాటండి - కాలుష్యాన్ని



తగ్గించండి!ఇంటికో మొక్క - భవిష్యత్తుకు రక్ష!నీటిని వృథా చేయకు - ప్రకృతిని కాపాడు వంటి నినాదలు చేశారు. ఈ కార్యక్రమంలో డిలీపో డి ఎల్ పి ఓ ,పంచాయితీ కార్యదర్శి సదానందం, ఎంపీవో శ్రీధర్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ పూజలు

**నెక్కొండ, జూన్ 5 (జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని కస్నా తండ శివారు రాంనగర్ లో శుక్రవారం బొడ్రాయి ((గ్రామ దేవత), శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. నెక్కొండ శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు బీవీఎన్ శాస్త్రి వేద జ్యోతిష పండితులు శ్రవణ్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆవాహిత దేవతల పూజలు సాగాయి. గణపతి పూజా, పుణ్యాహవాచనము, రుతిక్వరణము, అఖండ దీపారాధన ,కలశ స్థాపన, సర్వతోభద్ర మండల, ఆదిత్యాది నవగ్రహ, అష్టదిక్పాలక, వాస్తు, క్షేత్రపాలక, యోగిని మాతృపాలక మంటపారాధన, ఆవాహిత దేవతలకు హవనం, బొడ్రాయి ఆంజనేయ స్వామి వారలకు పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజల్లోకి వెళ్లాలి

చోటుచేసుకున్నాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమని అన్నారు. రైతులు, విద్యార్థులు, యువత సహా ఏ వర్గం ప్రజలు కూడా ప్రస్తుత పాలనతో సంతృప్తిగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ఆవాస్ యోజన, పీఎం ఫసల్ బీమా యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా 13 లక్షల కోట్ల రూపాయల నిధులు, ప్రాజెక్టులు అందించిందని పేర్కొన్నారు. దేశంలో ముస్లిం మహిళలకు న్యాయం, ఆర్థికంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, గిరిజనుల సంక్షేమం వంటి అంశాల్లో బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. తెలంగాణలో మార్పు కోసం ప్రజలు ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళలు, యువత, రైతులు, వెనుకబడిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో మార్పు తీసుకురావడానికి బీజేపీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, సుధాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రవి నాయక్, యాప సీతయ్య, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**తొర్రూరు , జూన్ 05 (జనం సాక్షి ):** తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన సాయమ్మ ఇటీవలే మే 31 తారీకు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఈరోజు వారి నివాస గృహంలో పరామర్శించారు.ఆమె గత20 సంవత్సరాల నుండి డాక్టర్ రాజేందర్ రెడ్డి హాస్పిటల్ పనిచేయడం జరిగిందని అన్నారు. దశదినకర్మకు బియ్యం 25 కేజీల బియ్యం అందజేసిన డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ , టీం సభ్యులు డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి, రాజశేఖర్, ప్రవీణ్, సతీష్, రాంబాబు,సాయి,చింటు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

**కడెం, జూన్ 5 (జనం సాక్షి) :** జీతం పై విరక్తి చెంది ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మంద శ్రీనివాస్ ఉట్నూర్ మండలానికి చెందిన వ్యక్తి (40) పారపల్లి సబ్ స్టేషన్ ఆపరేటర్ గా కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ కు పది సంవత్సరాలు అయినా కూడా సంతానం కలగాక పోవడంతో సంతానం లేదంటూ బాధపడుతూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది కడెం డ్యామ్ లో శుక్రవారం రోజు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు స్టేషన్ ఇంచార్జ్ ఏఎస్ఐ జక్కుల్ పేర్కొన్నారు.

### మృతిరాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని లక్కమారి కాపు సంఘం అధ్యక్షులు ఎరుకల రాజ్ కుమార్ పరామర్శించారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన నాకిరెడ్డి ఉపేంద్ర అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సంఘం ఉపాధ్యక్షులు కొనుకటి రాజు, కార్యదర్శి కూస రవికుమార్, పాలకవర్గ సభ్యులు గూడ కుమారస్వామి, కూస శ్రీనివాస్, కూస మదు, లక్కమారి సంఘం మండల అధ్యక్షులు కూస వెంకట్ రెడ్డి, కూస రాజయ్య, పెల్లి మల్లయ్య, గూడ మహేందర్, కొనుకటి అంజిరెడ్డి, కూస రామ్ కుమార్, తోటకూర రాజేష్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.



## అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తగిన వర్షపాతం, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందాలంటే అడవుల పెంపకం, పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే, స్వచ్ఛమైన గాలిని అందించే చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువుల గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని కోరారు. రహదారి విస్తరణల వల్ల భవిష్యత్తులో చెట్లు నష్టపోకుండా రోడ్లకు కొంత దూరంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మేడారం ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారుల ఇరువైపులా చెట్ల పెంపకం, డివైడర్ల అభివృద్ధి, కంక వనాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమ్మక్క-సారలమ్మల వనదేవతల భక్తి భావం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్ప పువ్వుతో తయారయ్యే ఆహార పదార్థాలకు మార్కెట్ అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో గిరిజనులకు శిక్షణలు అందించి, వాటిని జీవనోపాధి అవకాశాలుగా మలిచేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అడవుల సంరక్షణతో పాటు గిరిజనుల జీవనోపాధి, పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి - ఎస్సై టీవిఆర్ సూరి**

**మంగపేట జూన్ 05(జనంసాక్షి) :** మండల పరిధిలో చోటుచేసుకున్న ఒక విషాదకర రోడ్డు ప్రమాదంలో అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరెం అరుణ్ (23) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కత్తిగూడెం ఇసుక ర్యాంపులో పనిచేస్తున్న కోరెం అరుణ్, గురువారం జూన్ 04 రాత్రి 9:30 గంటల సమయంలో పని ముగించుకుని బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో వాడగూడెం గ్రామ మూలమలుపు వద్దకు వచ్చేసరికి వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్ హ్యాండిల్ అరుణ్ తలకు బలంగా గుద్దుకోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి సమయంలో ఈ సంఘటన జరగడం, గమనించేందుకు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం వెలుగులోకి రాలేదు. శుక్రవారం ఉదయం స్థానికులు గమనించి సమాచారం అందించడంతో విషయం తెలిసింది. మృతుడి తండ్రి కోరెం నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ?ఈ ప్రమాద సంఘటనపై మంగపేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) టి.వి.ఆర్ సూరి స్పందిస్తూ మండల ప్రజలకు పలు



సూచనలు చేశారు. హెల్మెట్ ధరించడం విధి అని ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని ?వేగ నియంత్రణ మలుపులు, రాత్రి సమయాల్లో అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరం. వేగాన్ని అదుపులో ఉంచుకోవాలి అని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను నిరంతరం పాటించాలని పోలీస్ శాఖ తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

## అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లిన కారు...

**ఇరువురికి తీవ్ర గాయాలు...**



**చెన్నారావుపేట, జూన్ 5 ( జనం సాక్షి):** ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని అమీనా బాద్ గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన కేశినేని సుదర్శన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పర్వతగిరి మండలంలోని అన్నారంకు వెళ్లి దైవ దర్శనం చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పక్కన ఉన్న పొదల్లోకి కారు దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో కేశినేని సుదర్శన్ తో పాటు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 పైలెట్ వైనాల నాగరాజు, ఈఎంటి అనిత సమయానికి సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాల పాలైన వారికి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.